# గ్రామ వికాసమే ధ్యేయం

## అభివృద్ధి పథంలో ముందడుగు!

### సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**వెల్దండ, మార్చి 11**

**(వు దయం ప్రతినిధి)**



గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లు పేర్కొన్నారు మండల కేంద్రంలో 3వ వార్డు లో రూ.5 లక్షల వ్యయంతో ఈజీఎస్ ద్వారా మంజూరైన సిసి రోడ్ పనులను , మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, స్థానిక వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్,ఇంకా పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు సిసి రోడ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పనులు పూర్తయితే రాకపోకలు సులభమవుతాయని చెప్పారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్,ఉప సర్పంచ్ ఎర్ర శీను ముదిరాజ్, వార్డ్ మెంబర్లు ముదిగొండ కవిత రమేష్, గోసుల కొండయ్య, పిల్లి దేవేందర్, రేవెల్లి మానస రాజు, బాదేపల్లి రమేష్, సిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తమ చారి,రంగనాథం మల్లీశ్వరి, గోపి రెడ్డి రాఘవరెడ్డి,, కొయ్యల పుల్లయ్య,ఎండి అమీదు,మంగళగిరి శీను, మాడుగుల శంకర్, జోగు రవికుమార్, ఈదులపల్లి రాజు, మట్ట మల్లేష్ గౌడ్, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రాధాన్యం

## ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరే మా లక్ష్యం!

- రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ,మార్చి 11 (వుదయం ప్రతినిధి)** ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలు మెరుగుపడేలా గ్రామాలు, పట్టణాల్లో నివసించే ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజూ అందించే త్రాగునీరు సురక్షితంగా ఉండేలా పూర్తిస్థాయిలో శుద్ధి చేసి సరఫరా చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు జిల్లా లోని కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, నీటి శుద్ధి కేంద్రం పనితీరును సమగ్రంగా కలెక్టర్ పరిశీలించారు.నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న నీటి నాణ్యత పరీక్షలను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. శుద్ధి ప్రక్రియలో పాటిస్తున్న విధానాలు, నీటి నిల్వ ట్యాంకులు, ఫిల్టరేషన్ వ్యవస్థ, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల సామర్థ్యం తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. నీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అందే త్రాగునీరు పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...., త్రాగునీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు అందించే త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రతిరోజూ నిర్వహించే నీటి పరీక్షల నివేదికలను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని కలెక్టర్ సూచించారు. అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

కల్వకుర్తిలోని 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజూ కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాల్లోని సుమారు 460 గ్రామాలకు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అహ్మద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఏఈ సంతోష్, తాహసిల్దార్ ఇతర అధికారులు సంబంధిత శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద్ధి పథంలో ముందడుగు!



**పంచెల వేడుకకు హాజరైన జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం**

**దమ్మపేట, మార్చి 11 (వుదయం ప్రతినిధి ):** అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామం లో సోయం ప్రసాద్, నాగమణి దంపతుల కుమారులు జంప్న కుమార్, బాలమహేంద్రల పంచల వేడుక కార్యక్రమంకి కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి తో హాజరు అయ్యి చిరంజీవులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో సోయం ఎర్రయ్య,సత్యనారాయణ,వెంకన్నబాబు,ఎలికే శ్రీను తధితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్‌ను తరిమేద్దాం

# పర్యావరణాన్ని కాపాడుదాం

- ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ పి రాములు
- ప్లాస్టిక్ రహిత ప్రపంచం కోసం
- ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నినాదాలు వట్టెం గ్రామంలో అవగాహన ర్యాలీ




**నాగర్ కర్నూల్ మార్చి 11 (వుదయం ప్రతినిధి)** డ్రగ్స్‌ను తరిమేద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని ఎన్ఎస్ఎస్ చైర్మన్ పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు పిలుపునిచ్చారు. బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామంలో బుధవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు డ్రగ్స్ వినియోగం మరియు పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ స్వయంప్రతిపత్తి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టారు.కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత ఐదు రోజులుగా వట్టెం గ్రామంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ ప్రజల్లో పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పిస్తున్నారు. శిబిరం ఆరవ రోజు భాగంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు సందేశాన్ని చేరవేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మత్తు కోసం బ్రతకకు లక్ష్యం కోసం బ్రతుకు, డ్రగ్స్‌ను తరిమేద్దాం యువతను కాపాడుదాం, మత్తులో జగత్తు జీవితమే చిత్తు, కల్లు సారావద్దు – మీ పిల్లలే ముద్దు, ప్లాస్టిక్ వాడకు ప్రాణాలు తీయకు, ప్లాస్టిక్ రహిత ప్రపంచం భావితరాలకు బహుమానం,

ప్రతి చుక్క విలువైనది నీటిని వృథా చేయకండి, నీటిని ఆదా చేద్దాం భూగర్భ జలాలను కాపాడుదాం వంటి నినాదాలతో గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు,గ్రామ సర్పంచ్ పి. జ్యోతి శంకర్, ఉపసర్పంచ్ వి. వినీత్ గౌడ్ లు మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. నాగరాజు మరియు శివ దొడ్ల మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మనోజ్ కుమార్, యాదగిరి,వట్టెం గ్రామ వార్డు మెంబర్లు, యువకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా

# నిరంతరం కృషి చేస్తా



**సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్**

**వెల్దండ ,మార్చి 11**

**(వు దయం ప్రతినిధి)**

గ్రామ అభివృద్ధికి నిరంతనం కృషి చేస్తానని సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ పేర్కొన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోతేపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 6వ రోజు పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 6వ రోజు పోతేపల్లి గ్రామ పరిసర ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, నీటి ట్యాంకుల ను శుభ్రపరచి కలర్ వేశారు, నీటి ట్యాంకుల పరిరక్షణ, తాగునీటి పరిశుభ్రత, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ★గ్రామపంచాయతీ కార్యదర్శి రూప్సింగ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉచిత హెల్త్ క్యాంపు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట మార్చి 11 (వుదయం ప్రతినిధి ):** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలో ప్రాథమిక వైద్యశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంపుల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయడం ద్వారా జబ్బులను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం తగిన సలహాలు అవసరమైన మందులు ఇవ్వడంతో పాటు తీవ్రత ఎక్కువ ఉన్న కేసులను పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగాప్రభుత్వ ఆరోగ్య పథకాల గురించి అవగాహన కల్పించడం గర్భిణీలు చిన్నపిల్లలు వృద్ధుల ఆరోగ్య వివరాలు పరిశీలించి తగిన వైద్యం అందిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఉచిత క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు ఈ క్రమంలో సమయానికి వైద్యులు అందుబాటులో లేనందున ఆగ్రహం వ్యక్తం చేసి విధులు సక్రమంగా నిర్వర్తించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి , ఉపసర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు , మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాస రావు , కక్కిరాల రమేష్ , టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు , చిన్నశెట్టి యుగంధర్ , పగడాల రాంబాబు , అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ , వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం పి హెచ్ సి లో

# ప్రత్యేక వైద్యులచే ఉచిత వైద్య శిభిరం



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 11 (వుదయం జిల్లా ప్రతినిధి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ సుస్మిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, స్త్రీల, పిల్లల,,నేత్ర, ఎముకల, దంత వైద్య నిపుణులు డాక్టర్స్, పాల్గొని వివిధ గ్రామాలలో నుండి వచ్చిన 154 మందిని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారని తెలిపారు.ఈ వైద్య శిభిరం లో యం యల్ హెచ్ పి డాక్టర్స్ హరిణి, రమ్య, పి హెచ్ ఎన్ నీరజ, హెచ్ ఈ ఓ నాగరాజు,స్టాఫ్ నర్స్ కీర్తి, డి ఈ ఓ వెంకటేష్,ల్యాబ్ టెక్నిషన్స్,చంద్రమోహన్, సుధాకర్, మాక్బుల్ కంటిజెంట్ వర్కర్, ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నట్లు వెల్లడించారు.

# మధ్యాహ్న భోజనానికి 'బియ్యం' కష్టాలు

- జోగులాంబ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న
- భోజన పథకం నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.



**గద్వాల, మార్చి 11 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. గత పది నెలలుగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలకు ప్రభుత్వమే నేరుగా అందించాల్సిన బియ్యం సరఫరా నిలిచిపోవడంతో, విద్యార్థులకు భోజనం పెట్టడం ఉపాధ్యాయులకు, వంట ఏజెన్సీలకు పెను సవాలుగా మారింది.

**పాయింట్ నుండే తెచ్చుకోవాల్సిన దుస్థితి..**

గతంలో స్థానిక రేషన్ డీలర్ల ద్వారా పాఠశాలలకు నేరుగా బియ్యం పంపిణీ జరిగేది. దీనివల్ల పాఠశాల సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు. అయితే, గత పది నెలల నుండి ఈ విధానంలో మార్పులు రావడం లేదా సరఫరా వ్యవస్థలో లోపాల కారణంగా పాఠశాలలకు బియ్యం చేరడం లేదు. ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేదా వంట ఏజెన్సీ సిబ్బందే సొంత ఖర్చులతో మండల కేంద్రాల్లోని స్టాక్ పాయింట్ల నుండి బియ్యాన్ని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

**ఆర్థిక భారంతో సతమతం..**

రవాణా ఖర్చులు: మారుమూల గ్రామాల్లోని పాఠశాలల నుండి మండల కేంద్రాలకు వెళ్లి బియ్యం తేవడానికి ఆటోలు లేదా ఇతర వాహనాలకు అయ్యే ఖర్చును పాఠశాల సిబ్బందే భరించాల్సి వస్తోంది. వంట ఏజెన్సీల ఆవేదన: ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలు, సరిగ్గా అందని గౌరవ వేతనాలతో ఇబ్బంది పడుతున్న వంట ఏజెన్సీలు, ఇప్పుడు బియ్యం రవాణా కూడా తమ మీద పడటంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా పంపిణీ వ్యవస్థగ్రామీణ పాఠశాలలకు బియ్యం సరఫరా చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా వందలాది పాఠశాలల్లో ఇదే పరిస్థితి ఉండటంతో, విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాల్సిన ఉపాధ్యాయులు ఇప్పుడు బియ్యం లోడింగ్, అన్-లోడింగ్ పనుల్లో నిమగ్నమవ్వాల్సి వస్తోంది.

**తక్షణ చర్యలు అవసరం..**

జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, పాత పద్ధతిలోనే స్థానిక డీలర్ల ద్వారా లేదా నేరుగా పాఠశాలలకే బియ్యం చేరేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత క్లిష్టంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## మల్యాల శ్రీదేవి పార్థివ దేహానికి

# పూల మాల వేసి నివాళ్లులు

*బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి.*

**నర్సంపేట ,మార్చి 11**

**(వు దయం ప్రతినిధి)**



నర్సంపేట పట్టణ బీజేపీ సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి సతీమణి బిజెపి వరంగల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు మల్యాల శ్రీదేవి అనారోగ్యంతో మృతి చెందినారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి వారి బృందం చే శ్రీదేవి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి భారతీయ జనతా పార్టీలో గత దశాబ్ద కాలంగా పనిచేస్తూ జిల్లా ఉపాధ్యక్షురాలుగా, 26 వార్డ్ కాంటెస్ట్ అభ్యర్థిగా పార్టీకి ఎంతో సేవ చేశారని వారి మృతి పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

వీరీ వెంట మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు అంబేద్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, విగ్నేష్ గౌడ్, అముదాల రమేష్, మరియు సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో మహిళలు రాణించాలి

★ మున్సిపల్ చైర్మన్ గాదే చంద్రకళ
★ సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమం



**ములుగు, మార్చి 11 (వుదయం ప్రతినిధి ):** రాష్ట్ర రాజకీయాల్లో మహిళలు చురుగ్గా పాల్గొని రాణించాలని ములుగు మున్సిపల్ చైర్మన్ గాదే చంద్రకళ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు బాణాల ప్రభాకర్ రావు అధ్యక్షతన బుధవారం మున్సిపల్ చైర్మన్ తో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రకళ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని, గెలిచిన తర్వాత కౌన్సిలర్లందరూ ఒకే కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేస్తామని తెలిపారు. కులమతాలకు అతీతంగా, పారదర్శకమైన పాలన అందిస్తూ ములుగు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాదే చంద్రకళతో పాటు కౌన్సిలర్లు భిక్షపతి పటేల్, నల్లెళ్ళ స్వాతి భరత్ పటేల్, వైకాని సునీత ఓదెలు యాదవ్, బైకానీ అనుష సాగర్ యాదవ్, గంద్రకోటవాణి కుమార్ యాదవ్, యాసం వసంత రవి యాదవ్, పద్మ, కోయిల లక్ష్మి , గుంటోజు పావని, గుగ్గిళ్ళ దివ్య, రేసోజు పద్మ వేణుగోపాలాచారి తదితరులను సామాజిక న్యాయ వేదిక ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సాంబయ్య, సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర సలహాదారులు కొమ్మినేని భూపాల్ రావు పటేల్, రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ.. సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగినప్పుడే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా ఉమా రాజేందర్ మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గోనెల భరత్ ముదిరాజ్, కుతుబుద్దీన్, కె. నవీన్, సిలువేరు సాంబయ్య, దామెరుప్పుల మధు స్వామి, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బాలాజీ బబ్లూ, శ్యామ్ నాయక్, ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు మోరే రాజన్న, పద్మశాలి నాయకులు రాంమూర్తి, కందకట్ల సారయ్య, సగర సంఘం నాయకులు నలువాల నర్సయ్య, నాయకపు పోడ్ జిల్లా అధ్యక్షులు విష్కుల సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు యాకన్న మాదిగ, నటరాజ్ మాదిగ, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రాజన్న, బాణాల రాజ్ కుమార్, ఎన్. వెంకటేశ్వర్లు యాదవ్, బైకాని విష్ణు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు

# రంజాన్ కానుకల పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం జిల్లా ప్రతినిధి):** మహాదేవపూర్ మండలం రాపెళ్ళికోట గ్రామంలో బుధవారం సర్పంచ్ కళ్ళ గట్టయ్య రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ కానుకలను ముస్లిం సోదర సోదరీమణులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం ప్రజలు రంజాన్ పండగను ఆనందంగా జరుపు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ కానుకలను (తోఫా) పంపిణీ చేస్తుందని అన్నారు దానిలో భాగంగానే నేడు రాపెల్లికోట గ్రామంలో ముస్లిం కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రంజాన్ కానుకలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాగరి మహేష్ ,

కాంగ్రెస్ గ్రామ కమిటి ప్రధాన్ కార్యదర్శి హబీబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన,ప్రగతి ప్రణాళికా 99 రోజుల కార్యాచరణ

## ట్యాంక్ బండ్ పరిశుభ్రత.

**మధిర మార్చి 11**

**(వుదయం ప్రతినిధి) :**



,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన,ప్రగతి ప్రణాళికలో భాగముగా బుధవారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాధం, వార్డు ల కౌన్సిలర్ లు మరియు వాకర్స్ స్వచ్ఛందంగా పాల్గొని ట్యాంక్ బండ్ పై ఉన్న పిచ్చి మొక్కలను మరియు వెస్ట్ ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ కుమార్, మేనేజర్ ఉదయ్ కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**పెద్దపల్లి, మార్చి 11 (వుదయం ప్రతినిధి)**




99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని మనమంతా విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రంగాపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, 99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని, సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పరిశుభ్రత గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాజకీయ జీవితాన్ని తాను స్థానిక సంస్థ నాయకునిగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో వివిధ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో భాగంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు. గత పాలకులు వైఫల్యం చెందిన కారణంగా అనేక ఆశలతో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని, గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, నూతన రేషన్ కార్డులు జారీ , సన్న బియ్యం సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు.రాబోయే బడ్జెట్లో పంచాయతీ, మున్సిపాలిటీలకు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎప్పుడు తీసుకుని వెళ్లిన వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా బాధ్యతతో తమ విధులు నిర్వహించాలన్నారు. 2027 లో రానున్న గోదావరి పుష్కరాలకు కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు, దేవాలయాల అభివృద్ధికి నిధులు కూడా ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సర్పంచ్, మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని, ఎక్కడా కక్షా పూరితంగా వ్యవహరించడం లేదని, అందరిని కలుపుకొని ముందుకు పోవాలని అన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ప్రజలకు అధికంగా పనికి వచ్చే పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ, చెట్ల పెంపకం పై కూడా స్థానిక ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిర్ణయంతో సామాన్యులపై గ్యాస్ భారం

**పెద్దపల్లి మార్చి 11 (వుదయం ప్రతినిధి)**



దేశంలో పెరుగుతున్న ఎల్పీజీ సమస్యలు, పరిశ్రమల మందగమనం సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ప్రజల అసలు పరిస్థితిని గుర్తించి వారికి ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమ ఇప్పటికే మందగమనంలోకి వెళ్లిందని, టెక్స్టైల్ రంగం తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. హోటల్ మరియు రెస్టారెంట్ రంగం కూడా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కొనసాగితే వేలాది మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ప్రస్తుతం *Zomato, **Zepto* వంటి యాప్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ వర్కర్ల భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఎంపీ వంశీ కృష్ణ పేర్కొన్నారు. రెస్టారెంట్లు, హోటళ్లు మూతపడితే ఈ రంగంలో పనిచేసే యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయని ఆయన అన్నారు.బీజేపీ నాయకులు దేశంలో ఎల్పీజీ లేదా ఎల్ఎన్జీ కొరత లేదని చెబుతున్నారని, అయితే సమస్యలు లేకపోతే సామాన్య ప్రజలు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారో చెప్పాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రశ్నించారు. ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం బాధాకరమని అన్నారు.దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో బంగ్లాదేశ్‌కు 5000 టన్నుల డీజిల్ సరఫరా చేయడం ఎందుకు అవసరమైందో కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ ప్రజల అవసరాలు ముందుగా తీర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు.గత సంవత్సరం యూరియా సరఫరాలో జరిగిన గందరగోళం వల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా తెలంగాణ రైతులు కూడా ఇబ్బందులు పడ్డారని ఎంపీ వంశీ కృష్ణ గుర్తు చేశారు. ప్రస్తుతం ఎల్పీజీ, ఎల్ఎన్జీ సమస్యలు కొనసాగితే యూరియా కొరత కూడా ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణతో పాటు దేశ ఆర్థిక పరిస్థితిపై తీసుకునే చర్యలను ప్రజలకు వివరించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# మోడల్ స్కూల్ 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్'




**వుదయం /నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్పేట మోడల్స్కూల్లో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. దీంతోపాటు తెలంగాణ ప్రాంత వంటకాలను ప్రదర్శించారు. దీం తోపాటు పలు రాష్ట్రాల భాషలను గురించి ఉపా ధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సాం స్కృతిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు ప్రిన్సి పాల్ రాంప్రసాద్ బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ లక్ష్మీ, గోపాల్పేట కాంప్లెక్స్ స్కూల్ హెచ్ఎం వెంకట్రాంరెడ్డి, మాల్తుమ్మెద హైస్కూల్ హెచ్ఎం వెంకటరాజు, ఇంచారీజ ప్రిన్సిపాల్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని..

# 'అక్రమ' కట్టడాలు..!?

*** చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..!**
*** ప్రభుత్వ ఆదాయానికి గండి.. రైతుల ఆవేదన**
*** న్యాయస్థానంలో కేసు ఉన్నా ఆగని వైనం**





**హనుమకొండ, మార్చి 11 (వుదయం ప్రతినిధి):**

హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రం శివారులో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా వెలుస్తున్నాయి. నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. కానీ, దామెర శివారులోని సర్వే నెంబర్ 306 /ఎ, బీ లలో ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమంగా కాంపౌండ్ గోడలు నిర్మిస్తున్నారనేది బహిరంగ రహస్యంగా మారింది. ఇంత జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**నీటి ప్రవాహానికి అడ్డంకి.. రైతుల్లో గుబులు**

నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీ లేదా 'కుడా' అనుమతి తీసుకోకుండా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, సహజ నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది.వర్షపు నీరు వెళ్లే మార్గాన్ని అడ్డుకోవడం వల్ల వర్షాకాలంలో పక్కనే ఉన్న పొలాలు నీట మునిగే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ పంట పొలాలు దెబ్బతింటాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ నిర్మాణాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**కోర్టులో కేసు ఉన్నా బేఖాతరు..!**

సదరు వివాదాస్పద స్థలంపై ఇప్పటికే కోర్టులో పిటిషన్ దాఖలై, వాదనలు జరుగుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన పత్రాలను అధికారులకు సమర్పించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుపై పలు అనుమానాలకు తావిస్తోంది. "అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటి..?" అని ప్రజలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.

**'కుడా' దృష్టికి తీసుకెళ్తాం : పంచాయతీ కార్యదర్శి**

ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.. అక్రమ కట్టడం పై రైతు నుంచి ఫిర్యాదు అందిన మాట వాస్తవమే."సంబంధిత స్థలాన్ని పరిశీలించాం. సదరు వ్యక్తిని విచారించగా కుడా నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని తేలింది. ఉన్నతాధికారుల దృష్టికి, తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటాం."

# కట్టమైసమ్మ ఆలయనికి దాతల సాకారం



**పెద్దపల్లి మార్చి 11 (వుదయం ప్రతినిధి)**

ఈరోజు పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద కట్టమైసమ్మ ఆలయనికి భాకం ఓం ప్రకాష్ సుమలత దంపతుల సహకారంతో స్టీల్ రేలింగ్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారు ఈసందర్బంగా బాకం ఓం ప్రకాష్ దంపతులకు పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ కట్ట మైసమ్మ దీవెనలు ఆశీస్సులు రేలింగ్ దాతలైన బాకం ఓంప్రకాష్ దంపతులకు మరియు పెద్దపల్లి పట్టణ ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్,మొలుగురి కమల్,మంథని నర్సింగ్,నల్లాల పద్మ సురేష్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్,భూతగడ్డ సంపత్, గందు రంగయ్య, రామ్మూర్తి, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి సంరక్షణపై విద్యార్థులకు దిశా నిర్దేశం



**కామారెడ్డి, మార్చి 11 (వుదయం):**

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వృక్షశాస్త్రం, అటవీశాఖల సంయుక్త ఆధ్వర్యంలో, హెచ్ వైటీఐసిఓఎస్ సహకారంతో గురువారం ఒక రోజు రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించనున్నారు. జీవ వైవిధ్య సంరక్షణ, పులులు, పక్షులు, పుట్టగొడుగులు అనే ఆసక్తికరమైన అంశంపై ఈ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ దినకర్ చిన్న నేతృత్వంలో హెచ్ వైటిఐసిఓఎస్ సంస్థ నుండి వన్యప్రాణుల, ప్రకృతి సంరక్షణ నిపుణులు విచ్చేసి విద్యార్థులకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రకృతి సమతుల్యతలో పులులు, పక్షుల పాత్రతో పాటు జీవావరణంలో పుట్టగొడుగుల ప్రాముఖ్యతను వివరించనున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రకృతిలోని ప్రతి జీవికీ ఒక ప్రత్యేక స్థానం ఉంది. పులులు, పక్షులు, సూక్ష్మ జీవులైన పుట్టగొడుగుల మధ్య ఉన్న పరస్పర సంబంధాన్ని, వాటి సంరక్షణ ఆవశ్యకతను విద్యార్థులు అర్థం చేసుకోవాలి. పర్యావరణ పరిరక్షణ పట్ల యువతలో అవగాహన పెంచడమే ఈ కార్యశాల ప్రధాన ఉద్దేశం. ఇలాంటి రాష్ట్ర స్థాయి సదస్సుల ద్వారా విద్యార్థులు విషయంపై లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి." అని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య, డాక్టర్ విశ్వ ప్రసాద్, జయప్రకాష్, శ్రీవల్లి డాక్టర్ జి. శ్రీనివాసరావు, రాజేందర్, స్వాతి, శ్రీలత, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ శుభ్రతను పరిశీలించిన కలెక్టర్




**కామారెడ్డి, మార్చి 11 (వుదయం):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని సదాశివనగర్ మండలంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వాటర్ ట్యాంక్ ఎక్కి తనిఖీ చేసి పరిశుభ్రత పనులు నిర్వహిస్తున్న కార్మికులతో మాట్లాడారు. పరిశుభ్రత పనులను సమర్థవంతంగా నిర్వహించిన బుచ్చయ్య, ప్రవీన్ లను జిల్లా కలెక్టర్ అభినందించి వారిని సన్మానించారు. గ్రామాలలో పరిశుభ్రత, తాగునీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంకుల శుభ్రతను తరచూ నిర్వహించాలని, పంచాయతీ సిబ్బంది , కార్మికులు బాధ్యతగా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. సీఈవో చందర్, ప్రత్యేక అధికారి సతీష్, డిఎల్పీవో శ్రీనివాస్, పంచాయతీ శాఖ అధికారులు, , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో స్వచ్ఛ పెద్దపల్లి

**పెద్దపల్లి మార్చి 11 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు కునారం రోడ్డులోని పబ్లిక్ టాయిలెట్ వద్ద మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మొక్కలు నాటడం జరిగింది ఈసందర్బంగా వారు మాట్లాడుతు పెద్దపల్లి పట్టణ ప్రజలు రోడ్లపై చెత్త వెయ్యకుండా తమ ఇండ్లలో నుండి వచ్చే చెత్తను తడి పొడి చెత్తగా వేరుచేసి మా మున్సిపల్ సిబ్బందికి అందించాలని అలాగే పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లి గా మార్చడానికి ప్రతిఒక్కరు సహకరించాలనని ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారికి, 5వ వార్డ్ కౌన్సిలర్ గుజ్జుల కుమార్ గారికి,నల్లాల పద్మ సురేష్ గారికి వార్డ్ ఆఫీసర్లకు మరియు మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసారు



# ఉగ్ర నరసింహస్వామి ఏకాంతోత్సవాలు

**ధర్మపురి మార్చి11(వుదయం ప్రతినిధి):**

ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నుండి అర్ధరాత్రి వరకు నిర్వహించిన శ్రీ ఉగ్రనర సింహస్వామి ఏకాంతోత్సవాలు కన్నుల పండుగ సాగాయి.స్వామి వారి ఏకాంతోత్సవాల సందర్భం గా వివిధ పుష్పాలతో స్వామివారి మూలవిరాట్టును సర్వాంగ సుంద రంగా అలంకరింప చేశారు.రాత్రి ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగిన ఏకాంత ఉత్సవాలలో ముందుగా ప్రధాన ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కందాల పురుషోత్తమాచార్య నేతృత్వంలో ఉప ప్రధాన అర్చ కులు నెరేళ్ల శ్రీనివాసాచార్యులు, నంబి శ్రీనివా సాచార్యులు,నంబి నరసింహ మూర్తి,వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ,పాలెపు ప్రవీణ్ శర్మ,ఋత్వికులు ఆలయ ప్రాంగణంలో సర్వాంగ సుంద రంగా అలంకరించిన అద్దాల మండపంలో ఉయ్యాలలో శ్రీలక్ష్మీ సమేత శ్రీ ఉగ్ర నరసింహస్వామి వారిని పవలింపు గావించి సాంప్ర దాయ రీతిలో ఏకాంతోత్సవాలు నిర్వహించారు.అనంతరం పవ ళింపు సేవ నీరాజనం మంత్ర పుష్పం ప్రసాద వితరణ గావించా రు.

# అంగన్వాడి కేంద్రంలో బాలమేళ

**వుదయం న్యూస్ కుకునూర్ పల్లి ప్రతినిధి**

కుకునూరుపల్లి మండల పరిధిలోని మేదిని పూర్ గ్రామ రైతు వేదికలో బుధవారము అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాలమేళ' ఉత్సవంలో చిన్నారులు ప్రదర్శించిన ఆటపాటలు, ముద్దు ముద్దు మాటలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల పట్ల నిర్బంధ విద్య అనే ఆనవాళ్లు కనపడకుండా, వారి మానసిక, శారీరక పెరుగుదలకు దోహదం చెందేలా ప్రత్యేక మార్గాన్ని అనుసరిస్తూ, చిన్నారుల సృజనాత్మకతను వెలికితీసేలా ఏర్పాటు చేసిన చార్టులు, బొమ్మల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తల్లులకు పౌష్టికాహారం, పరిశుభ్రత తో పాటు పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్చి 13న జాబ్ మేళా 800కు పైగా ఉద్యోగ అవకాశాలు

**సంగారెడ్డి, వుదయం**

డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ (DEET) ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ మహీంద్రా & మహీంద్రా ట్రాక్టర్ తయారీ యూనిట్, జహీరాబాద్ లో ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 13న ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 13, 2026 (శుక్రవారం) ఉదయం 9.00 గంటల నుండి సంగారెడ్డి జిల్లా ఇస్మాయిల్ ఖాన్‌పేట్, హనుమాన్ నగర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా 800కు పైగా ఖాళీలను ట్రెయినీ మరియు అప్రెంటిస్ పోస్టుల ద్వారా భర్తీ చేయనున్నారని వెల్లడించారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా ఉత్తీర్ణత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.అర్హత కలిగిన యువత తమ విద్యా ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటా, ఇతర అవసరమైన ధ్రువ పత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఆయన కోరారు.

# గద్వాల్ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో పోలీస్ దర్బార్ పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రాధాన్యం- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**గద్వాల, వుదయం**



బుధవారం జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్లో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తమ సేవలకు సంబంధించిన సమస్యలు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై సూచనలు, సమస్యలను ఎస్పీకి వివరించారు. రోజువారీ విధి నిర్వహణకు సంబంధించిన అంశాలను ఎస్పీ స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగలు ఎన్నికల సమయంలో వీరి సేవలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు. సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాల వంటి అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, రోజువారీ వ్యాయామం చేయాలని సూచించారు. ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని, తమ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులను బాగా చూసుకోవాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కే. శంకర్, ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ టి. నరేందర్ రావు, ఆర్ఐలు నరేష్, వెంకట్, హరీఫ్, ఆర్ఎస్ఐలు చంద్రకాంత్, బాలచంద్రుడు తదితర ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ రాష్ట్రంలో జరుగు పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14న ప్రారంభమై ఏప్రిల్ 16 వరకు నడుస్తాయని, జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని పరీక్ష సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా మొత్తం 8,110 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని పరీక్ష సెంటర్లు 40, పర్యవేక్షణ కై సూపరిండెంట్లు 40 మంది, ఇన్విజిలేటర్లు 440 మంది ఉంటారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రతి కేంద్రం వద్ద తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను కల్పించారు. పరీక్షల్లో మాస్అ కాపింగ్ జరుగకుండా పరీక్ష కేంద్రాల్లో నిరంతర సీసీటీవీ కెమెరాలతో నిఘా నిర్వహిస్తామని విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి కేంద్రం వద్ద ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉంటారని . అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ నంబర్ 9440081300 కు కాల్స్ చేసి తెలిపాలని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, సమయపాలన పాటించాలని డీ ఈ ఓ తెలపడం జరిగింది.

# చేవెళ్లలో "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక"కు శ్రీకారం




**చేవెళ్ల, వుదయం**

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమం బుధవారం ఈ కార్యక్రమంలో భాగంగా 9, 10 వార్డుల్లో ఉదయం 5 గంటల నుంచే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, కమిషనర్ వెంకటేశం, పాల్గొనిపట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 99 రోజుల పాటు నిరంతరాయంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ, పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా 9వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డుల్లో పర్యటిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రగతి ప్రణాళికపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మున్సిపల్ సిబ్బందితో కలిసి కాలనీల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలు పరిశుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, అలాగే అన్ని వార్డుల కౌన్సిలర్లు దేవల్గారి గోపాల్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు మరియు ఇతర నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయచూర్ బంద్ నేపథ్యంలో వాహనాల మళ్లింపు



**మక్తల్, వుదయం**

కర్ణాటక రాష్ట్రంలోని రాయ చూర్ జిల్లాలో రిజర్వేషన్ల కోసం కొనసాగుతున్న బంద్ నేపథ్యంలోతెలంగాణ–కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల ద్వారా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాయచూర్ వైపు వెళ్లే వాహనాలను కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని టై రోడ్ జంక్షన్ వద్ద నిలిపి యాద్గిర్ వైపు మళ్లిస్తూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపా రు. బంద్ కారణంగా రాయ చూర్ వైపు ప్రయాణించే వాహనాలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణంచేయాలని సూచించారు. రాయచూర్వైపు వెళ్లాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలుఉపయోగించుకోవాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు అక్కడే బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.

# ఈ నెల 12న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

**నారాయణపేట, వుదయం**

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) నారాయణపేట లోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన నారాయణ పేట జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

# అంతార్జాతీయ మహిళా దినోత్సవం




**సంగారెడ్డి, వుదయం**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.భవాని చంద్ర గారు అంతార్జాతీయ మహిళా దినోత్సవాన్ని కోర్టు ప్రాంగణంలో జరుపుకోవడం జరిగింది.2026 థీమ్ – "Give to Gain": ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం "గివ్ టు గెయిన్" అనే ఇతివృత్తంతో (Theme) నిర్వహించబడింది. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని మహిళా సాధికారతకు సమాజం పునరంకితం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 1.జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర గారు 2. శ్రీమతి కే జయంతి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి గారు 3. శ్రీ కృష్ణార్జున గారు జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి 4. శ్రీమతి శ్రీలేఖ గారు ఫోక్సొకోర్టు న్యాయమూర్తి 5. శ్రీమతి బి సౌజన్య గారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ 6. శ్రీమతి ఆర్ అనిత గారు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి 7. శ్రీమతి కె ధనలక్ష్మి గారు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు కోర్టు మహిళా సిబ్బందులు కోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా



**నారాయణపేట, వుదయం**

నారాయణపేట నియోజకవర్గం లో రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తోఫా విడుదల చేసిందని ముస్లిం మైనార్టీ సోదరులకు ఎమ్మెల్యే కార్యాలయంలో నారాయణ పేట డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండలాల చొప్పున 4 లక్షల రూపాయలు, అలాగే తోఫా వెయ్యి జతల విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం పంపించిన తోప ప్రతి ఒక్క నిరుపేదలకు అందేటట్టు చూడాలని ముస్లిం మైనార్టీ సోదరులకు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని ముస్లిం సోదరులకు అందేటట్టు చూస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, కౌన్సిలర్లు మహ మ్మద్ తాకి చాంద్, తాకి చాంద్ పీర్, మల్లేష్, రవి యాదవ్,రాజేష్ ఘాట్, మాజీ కౌన్సిలర్ సలీం,మధుసూదన్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి, ముస్లింమైనార్టీ వివిధ మండలాల అధ్యక్షులు,మత పెద్దలు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**జిన్నారం, వుదయం**



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 181 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ యంత్రాంగం కొరడా జరిపించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ మూడె కరాల స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తాసిల్దార్ దేవదాస్ పోలీసు యంత్రాంగంతో కలిసి జెసిబి తో నేలమట్టం చేయించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయాలని చూస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఔటర్ రింగ్ రోడ్డుకు కూతవేటు దూరంలోనే ఉన్న ప్రభుత్వ స్థలాల రక్షణకు అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతానికి గురవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి రెవెన్యూ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష

**పెద్దపల్లి, వుదయం**



పెద్దపల్లి పట్టణంలోని ఎంబీ గార్డెన్ వేదికగా బుధవారం సాయంత్రం మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ శ్రీమతి దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై,ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.సాయంత్రం వేళ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలను విరమించగా,వారికి ఆమె స్వయంగా పండ్లను, పానీయాలను వడ్డించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దాసరి ఉష ప్రసంగిస్తూ పవిత్ర రంజాన్ మాసం కేవలం ఉపవాస దీక్షలకే పరిమితం కాదని,ఇది మానవత్వానికి, క్రమశిక్షణకు మరియు తోటివారికి సహాయం చేసే దానగుణానికి ప్రతీక అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన భారతీయ సంస్కృతిలోని గొప్పతనమని, ఈ ఇఫ్తార్ విందు గంగా–జమునా తెహజీబ్ ను ప్రతిబింబిస్తోందని ఆమె పేర్కొన్నారు. మైనార్టీ యువత సమాజ సేవలో ముందుండాలని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఐక్యతను చాటడం అభినందనీయమని ఆమె యువతను ఉత్సాహపరిచారు.ముస్లిం సోదరులందరికీ రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ,అల్లాహ్ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ యూత్ ప్రతినిధులు ఎండి మోహిద్, సయ్యద్ మసీద్ మాలిక్,బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, బీసీ జేఏసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధి అలువాల రాజేందర్,బీసీ జేఏసీ యాదవ సంఘం జిల్లా కన్వీనర్ సలేంద్ర కొమురయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, బొల్లం భూమేష్, కూకట్ల నవీన్ కుమార్, శ్రావణ్, భూమయ్య, వివిధ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లలో పారదర్శక సేవలు

**కామారెడ్డి, వుదయం:**




జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సెక్షన్ ఇన్చార్జిల ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ల పని తీరును మెరుగుపరచడం, పర్యవేక్షణను బలోపేతం చేయడంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన సెక్షన్ ఇన్చార్జిలతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి, స్టేషన్లలో పిటిషన్ మేనేజ్‌మెంట్ సకాలంలో జరుగుతుందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎటువంటి పక్షపాతం లేకుండా పని విభజన జరగాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సెక్షన్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతిలో ఏకరూప నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. చట్టంపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే బాధితులకు సమయానికి న్యాయం అందడం అత్యంత ముఖ్యమని ఎస్పీ నొక్కి చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, తక్షణ పరిష్కారం అందించేలా పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విచారణ ప్రక్రియలో పారదర్శకత పాటించినప్పుడే పోలీస్ శాఖపై ప్రజల గౌరవం మరింత పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సీనియర్ సిబ్బంది తమ అనుభవాన్ని ఉపయోగించి కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు సరైన మార్గదర్శకత్వం అందించి వారిని ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలని కోరారు.

# మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాం విజయవంతం



**మహబూబ్ నగర్, వుదయం**

విద్యార్థుల్లో అంతర్జాతీయ అవగాహన, నాయకత్వ లక్షణాలు, చర్చా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని 24 పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ప్రపంచ దేశాల ప్రతినిధులుగా పాల్గొని అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపారు. వాతావరణ మార్పు పర్యావరణ పరిరక్షణ, వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ రాజనీతిలో ఉపయోగించే చర్చా విధానాలు మరియు నిర్ణయ ప్రక్రియల గురించి విలువైన అనుభవాన్ని పొందారని తెలిపారు. జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఉంటుందని మంచి నాయకులుగా ఎదగాలని సూచించారు. అదేవిధంగా అకడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటుగా ప్రపంచ సమస్యల పైన పూర్తి అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని తెలియజేయడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జరిగే మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ అస్రా ఖాద్రి, సాంఘిక శాస్త్ర పోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరతంగపాణిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ విష్ణువర్ధన్ గౌడ్, పాండురంగ, బాలవర్ధన్ రెడ్డి, వెంకటయ్య జుర్రు నారాయణ, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

## సంగారెడ్డి కోర్టు తీర్పు – అధికారులను అభినందించిన ఎస్పీ

**సంగారెడ్డి, వుదయం**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో జరిగిన భార్య హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ భవాని చంద్ర తీర్పు వెలువరించారు.పోలీసుల వివరాల ప్రకారం, జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 295/2021 కింద సెక్షన్ 302, 379 ఐపీసీ ప్రకారం కేసు నమోదైంది. జహీరాబాద్ మండలం ఎడకులపల్లి గ్రామానికి చెందిన దుబుడం రాములు @ బిచి రాములు (38) 2012లో జహీరాబాద్‌కు చెందిన లక్ష్మితో వివాహం చేసుకున్నాడు. వారికి సంతానం లేకపోవడంతో పాటు నిందితుడు మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవపడుతూ ఆమెను వేధించేవాడు. దీంతో బాధితురాలు తన తల్లి ఇంటికి వెళ్లి అక్కడే నివసిస్తూ ఉండేది.2021 డిసెంబర్ 16న సాయంత్రం భార్యతో మాట్లాడాలని చెప్పి ఆమెను శివాలయం వద్దకు తీసుకెళ్లి గొడవపడి, అనంతరం సమీపంలోని స్మశాన వాటిక వద్దకు తీసుకెళ్లి ఆమె చున్నీతో మెడ బిగించి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును విచారించిన సంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు నిందితుడిని సెక్షన్ 302 ఐపీసీ కింద దోషిగా తేల్చి జీవిత ఖైదుతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఒక నెల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా ప్రభుత్వం తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శైలజ, మొదటి దర్యాప్తు అధికారి కె. శ్రీకాంత్ (ఎస్.ఐ.), దర్యాప్తు చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రాజశేఖర్, దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేసిన టి. భూపతి (సి.ఐ.), ప్రస్తుతం జహీరాబాద్ టౌన్ ఎస్.హెచ్.ఓవినయ్‌కుమార్ (ఎస్.ఐ.), కోర్టు సిబ్బంది శివకుమార్, రాజశేఖర్, లైజనింగ్ అధికారి కె. సత్యనారాయణ (ఎస్.ఐ.) తదితరులను సంగారెడ్డి జిల్లా ఎస్పీపరితోష్పంకజ్ అభినందించారు.

# రాళ్లకత్వ గ్రామంలో పర్యటించిన చైర్మన్, కమిషనర్

**జిన్నారం, వుదయం**



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో 99 రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ గ్రామంలో పర్యటించారు. 10, 12, 20వ వార్డు లో కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ పూజారి ప్రమోద రాజు, ప్రవీణ్ నాయక్ ప్రజలతో కలిసి ప్రతి వీధిని సందర్శించి గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను కమిషనర్, చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఇబ్బందులను స్థానికులు వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లు మాట్లాడుతూ రాళ్లకత్వ గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపాలిటీ అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# భారత విద్యా రంగంలో ఏఐ ప్రభావంపై చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల పరిశోధన

**చేవెళ్ల, వుదయం**




భారత విద్యా వ్యవస్థలో కృత్రిమ మేధస్సు (AI) ప్రాధాన్యం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.కాం విభాగానికి చెందిన ఆరుగురు విద్యార్థులు బుధవారం "భారత విద్యా రంగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం" అనే అంశంపై సమగ్ర పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనకు వాణిజ్య విభాగ అధ్యాపకులు శ్రీ జి. మహేందర్ గౌడ్ మార్గదర్శకత్వం వహించారు.పరిశోధనలో ముఖ్యాంశాలువిద్యార్థులు AI విద్యా రంగంలో కలిగించే అవకాశాలు, సవాళ్లు, నైతిక అంశాలు మరియు విధాన పరమైన ప్రభావాలను విశ్లేషించారు. ముఖ్యంగా అడాప్టివ్ లెర్నింగ్ సిస్టమ్స్, చాట్‌బాట్స్, వర్చువల్ ట్యూటర్లు వంటి AI ఆధారిత పద్ధతులు విద్యార్థుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను అందించగలవని పరిశోధన వెల్లడించింది. అలాగే గ్రామీణ–పట్టణ విద్యా అంతరాలు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలను AI కొంతవరకు పరిష్కరించగలదని పేర్కొన్నారు.అదే సమయంలో డేటా గోప్యత, అల్గారిథమ్ పక్షపాతం, డిజిటల్ డివైడ్, ఉపాధ్యాయుల శిక్షణ లోపం వంటి సవాళ్లను కూడా పరిశోధన ప్రస్తావించింది. సరైన విధానాలు మరియు మౌలిక వసతులు లేకుండా AI అమలు చేస్తే అసమానతలు పెరిగే అవకాశం ఉందని సూచించారు.జాతీయ విద్యా విధానంతో అనుసంధానం జాతీయ విద్యా విధానం–2020 సాంకేతికత ఆధారిత విద్యకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో, AIను పాఠ్య ప్రణాళికలో భాగం చేయాలని పరిశోధన సూచించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు AI శిక్షణ, విద్యార్థులకు డిజిటల్ సాక్షరత పెంపు అవసరమని పేర్కొన్నారు.సమగ్ర దృక్పథం అవసరంAI ఉపాధ్యాయులను భర్తీ చేయదని, కానీ వారికి తోడ్పడే సాధనంగా పనిచేస్తుందని పరిశోధన తేల్చింది.

# ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలు పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హనుమకొండ, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :**

జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలును వేగవంతం చేసి కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో డీఆర్డీఏ - సర్ప్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఇందిరా మహిళా శక్తి విభాగాల ప్రాజెక్టు నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సంస్థాగత నిర్మాణం, బ్యాంకు అనుసంధానం, వ్యవసాయేతర మరియు వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలకు సంబంధించిన లక్ష్యాలు, వాటి సాధనపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి విభాగానికి కేటాయించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయేతర విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పెట్రోల్ బంక్, సౌర విద్యుత్ యూనిట్ స్థాపన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించే మహిళా మార్కెట్ ఏర్పాటు పనులను ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా ప్రారంభించాలని తెలిపారు. మండల సమాఖ్యలు, గ్రామ సంఘాల పరిధిలో సమూహ ఆధారిత ఉపాధి కార్యకలాపాలను చేపట్టి మహిళల ఆదాయ వృద్ధికి దోహదపడే కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా అందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. తీసుకున్న రుణాలను వంద శాతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ మేన శ్రీను, అదనపు డీఆర్డీఓ బొజ్జ వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు నిర్వాహకులు ఎం. దయాకర్, బి. రాజేంద్ర ప్రసాద్, అనిత, సరిత, పద్మప్రియ, స్త్రీనిధి ప్రాంతీయ నిర్వాహకుడు రమేష్ పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ కానుకల పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం జిల్లా ప్రతినిధి):**

మహాదేవపూర్ మండలం రాపెల్లికోట గ్రామంలో బుధవారం సర్పంచ్ కళ్ళ గట్టయ్య రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ కానుకలను ముస్లిం సోదర సోదరీమణులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం ప్రజలు రంజాన్ పండగను ఆనందంగా జరుపు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ కానుకలను (తోఫా) పంపిణీ చేస్తుందని అన్నారు దానిలో భాగంగానే నేడు రాపెల్లికోట గ్రామంలో ముస్లిం కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రంజాన్ కానుకలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాగరి మహేష్ , కాంగ్రెస్ గ్రామ కమిటి ప్రధాన్ కార్యదర్శి హబీబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యలక్ష్మిపై అవగాహన సదస్సు



**మధిర మార్చి 11, వుదయం ప్రతినిధి,**

మధిర మున్సిపాలిటీ 9వ వార్డ్ నందు సుందరయ్య నగర్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సమక్షంలో 9వ వార్డు కౌన్సిలర్ ఎర్రందాసు చారులత సమక్షంలో గర్భిణీ బాలింతలకు మరియు స్కూల్ పిల్లలకు తల్లులకు ఐసిడిఎస్ సేవల గురించి వివరంగా అవగాహన కల్పించడం జరిగిందిగర్భిణీలు బాలింతలు తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనం తినవలసిందిగా చెప్పడం జరిగింది అదేవిధంగా 3,6 సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపవలసిందిగా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎర్రందాసు ప్రభాకర్,డివిజన్ అధ్యక్షులు దోర్నాల సునీల్,పాటిబండ్ల సత్యం బాబు,అంగన్వాడీ టీచర్లు గోవుల ఉషారాణి,ఆర్ పివి ప్రతిమ గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా తప్పదు: కమిషనర్




**చండూరు, మార్చి11 (వుదయం విలేఖరి)**

చండూరు మున్సిపాలిటీలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలలో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వ్యాపార సంస్థలను గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలకు మొత్తం రూ.7,500 జరిమానా విధించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని వెంటనే నిలిపివేయాలని అధికారులు హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖీల్లో వార్డ్ అధికారులు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు జి. మహేష్, జి. రమేష్, పి. మంజుల పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నల్లగొండ,మార్చి 11, వుదయం ప్రతినిధి,**

నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల పరిధి లో గల తిప్పలమ్మగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో వారి పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ మహిళల పట్ల వివక్ష ఇప్పటికీ వివిధ రకాల్లో కొనసాగుతుండడం దురదృష్టక రమన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల చొరవ , వివిధ పథకాల వల్ల మహిళా సాధికారత లో దేశం విశేష ప్రగతి సాధించిందని పేర్కొన్న ఆవిడ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా , పాఠశాల అభివృద్ధికి వివిధ రకాలుగా తోడ్పాటు అందించిన గ్రామస్తులు సిరిగిరి లక్ష్మమ్మ, గోలి రంగమ్మ, ప్రేమలత , పద్మ ను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు సతీష్ రెడ్డి , అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత

**మహాదేవపూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం జిల్లా ప్రతినిధి):**

సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని మహాదేవపూర్ సీఐ ఎన్.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్ , ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్, లలో కులం, మతం, వర్గాలపై ద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు, పోస్టులు లేదా సందేశాలు పంపడం చట్టరీత్యా నేరమని మహాదేవపూర్ పోలీస్ శాఖ తరపున హెచ్చరించారు. సోషల్ మీడియాలో బాధ్యతారాహిత్యంగా తప్పుడు ప్రచారం చేయడం, అసత్య సమాచారం పంచుకోవడం లేదా ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సమాజంలో అశాంతి, విద్వేషాలకు దారి తీస్తుందని పోలీసులు తెలిపారు.ఇలాంటి పోస్టులు లేదా సందేశాలు షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం కూడా చట్టపరమైన చర్యలకు గురి కావాల్సిన పరిస్థితి తీసుకువస్తుందని పేర్కొన్నారు. సోషల్ మీడియాను ఉపయోగించే ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని, నిర్ధారణ లేని సమాచారం లేదా వివాదాస్పద వ్యాఖ్యలను పంచుకోవద్దని సూచించారు. కుమార్, సాయి శశాంక్.లు ప్రకటనలో వెల్లడించారు.

# మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్



**మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం**

**మధిర, మార్చి 11, వుదయం ప్రతినిధి:**

ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని మున్సిపల్స్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.బుధవారం మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో 2 కే రన్ కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ కోన ధని కుమార్,పట్టణ సీఐ దోమల రమేష్,మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ,ఆరోగ్యపరిరక్షణకు ఇలాంటి 2కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని,ప్రజల్లో ఆరోగ్యం పై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు.అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా సమర్ధవంతంగా కార్యక్రమాలు అమలు చేస్తూ అందరినీ భాగస్వాములు చేద్దామని చెప్పారు.పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది మధిర మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. ఆదిశగా

## వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం):**

10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌తో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు.10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రాబోయే పరీక్షలకు ఒక ప్రణాళిక ప్రకారం క్రమబద్ధంగా చదివి సిద్ధం కావాలని సూచించారు.

క్రమశిక్షణతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆయన ప్రోత్సహించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు పూర్తి స్థాయిలో పరీక్షలు అంటే భయం లేకుండా అవగాహన కల్పించాలని సూచించారు. మీరు చదివిన అంశాల మీదనే పరీక్ష ఉంటుందని భయపడితే తడబాటుకు గురవుతారని ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని సూచించి ఈ సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.అనంతరం మధ్యాహ్న భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## జీతాలు లేక అలమటిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది



**వేంసూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి)**

గత మూడు నెలలుగా జీతాలు లేక అలమటిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది ఏపీవో, ఈ సి, టి ఏ,ఎఫ్ ఏ లకు జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పిల్లలకి స్కూల్ పేజీలు కట్టలేక, నెలవారి ఈఎంఐలు కట్టలేక, కిరాణా షాపులో అప్పులు పుట్టక, వంట సరుకులు కూడా ఇవ్వక పోవటంతో కుటుంబం మొత్తం పస్తులతో ఉండాల్సి వస్తుంది. రోజులో ఒక పూట తింటే మరొక పూట పస్తులే, అనారోగ్యం పాలైతే కనీసం వైద్య చేయించుకోవడానికి డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని వాళ్ల గోడు వెళ్ళబుచ్చారు. ఇంటి అద్దెలు చెల్లించకపోవడం వలన ఇంటి యజమానులు ఇల్లు ఖాళీ చేయమంటున్నారని, కనీసం పండగల పూట కూడా పస్తులే ఉండవలసి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మూడు నెలల జీతాలు ఒకేసారి ఇచ్చినట్లయితే తమ బాధలు తగ్గుతాయని మీడియా ముందు ఆశాభావం వ్యక్తం చేసినారు

# మహిళ సంఘాలకు ,గృహ లబ్ధిదారులకు రుణ పంపిణీ

**,నల్గొండ ,మార్చి 11(వుదయం):**



జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు, స్వయం సహాయక మహిళ సంఘాలకు ,ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రుణ పంపిణీలో చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తున్నప్పటికీ లబ్ధిదారు ముందుగా బేస్మెంట్ వరకు నిర్మించుకోవలసి ఉన్నందున, లబ్ధిదారులు పేదవారైనందున బేస్మెంట్ వరకు నిర్మించుకునేందుకు తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కలెక్టర్ అన్నారు. ఈ విషయంలో డిసిసి బ్యాంక్ మేనేజర్లు చొరవ చూపించాలని కోరారు. ఇందిర మహిళ శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, ఇందులో భాగంగా వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చినట్లయితే ఎక్కువమంది గ్రూప్ సభ్యులు రుణ సౌకర్యం పొంది లాభపడేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని, అంతేకాక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. నల్గొండ జిల్లాలో ధాన్యంతో పాటు ,వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండించడం జరుగుతున్నదని, అందువల్ల ఆయా అనువైన ప్రదేశాలలో కోల్డ్ స్టోరేజ్ లు, ఆహార ఉత్పత్తులు నిల్వ ఉంచుకునేందుకు ఉండే అవకాశాలను పరిశీలించి వారికి రుణ సౌకర్యం అందించాలని, డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో స్థలాలను గుర్తించి గోడౌన్ నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పిఎసిఎస్ ల ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలుకు సంబంధిత సొసైటీలు ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు.

అంతకుముందు నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శంకర్రావు మాట్లాడుతూ 1917 లో ప్రారంభమైన నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 108 సొసైటీలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని, 1000 కోట్ల అభివృద్ధిని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన డిపాజిట్లు, రుణాలు, రైతులకు, గృహ నిర్మాణానికి, విద్యార్ణాలు, వ్యక్తిగత రుణాలు, తదితర రంగాలలో ఇచ్చిన రుణాలు, తదితర అంశాలను వివరించారు.

జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, యాదాద్రి, భువనగిరి జిల్లా, సూర్యాపేట డిసిఒలు రమణ, ప్రవీణ్, డిసిసి బ్యాంకు డిడిఎం తదితరులు ఉన్నారు.

# ప్రజాప్రతినిధుల శిక్షణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**గీసుగొండ, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై ప్రజాప్రతినిధులకు ఇచ్చే శిక్షణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.బుధవారం గీసుగొండ మండలంలోని మరియాపురం గ్రామంలో ఉన్న ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు నిర్వహించనున్న ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణకు హాజరయ్యే స్థానిక ప్రజాప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శిక్షణకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, ప్రదర్శన సామగ్రి (మెటీరియల్) ముందుగానే సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

గురువారం రోజున ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో వరంగల్ జిల్లాలోని సర్పంచులు, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, అలాగే జి.డబ్ల్యూ.ఎం.సి పరిధిలోని కార్పొరేటర్లు పాల్గొననున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలపై జిల్లా అధికారులు మరియు నిష్ణాతులైన మాస్టర్ ట్రైనర్లు ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రజాప్రతినిధులు శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరై, అందించే అవగాహనను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డీపీఓ కల్పన, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహశీల్దార్లు రియాజొద్దీన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకూ ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం!

**సీఎం తో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటాంటి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులతో వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర**



**హైదరాబాద్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :**

ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేస్తున్న ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకూ వర్తింపజేసే అంశంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ స్కీం ను జర్నలిస్టులు, వారి కుటుంబాలకు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జే ఎఫ్) బృందం బుదవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ, జర్నలిస్టుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో చర్చించి హెల్త్ పాలసీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసినవారిలో టి డబ్ల్యూ జె ఎఫ్ ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, గుడిగ రఘు, కార్యదర్శులు ఈ.చంద్ర శేఖర్ , బి జగదీశ్వర్ ఉన్నారు.

# నో స్మోకింగ్ డే సందర్భంగా అవగాహన సదస్సు

**వరంగల్ మార్చి 11 (వుదయం ప్రతినిధి) :**

వరంగల్ రామన్నపేటలోని డాక్టర్,ఏ,రాజేంద్రప్రసాద్ భారతి చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే సందర్భంగా సంస్థ కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ధూమపానం వల్ల శ్వాస సంబంధ వ్యాధుల క్యాన్సర్ అంటే లంగ్ క్యాన్సర్, మౌత్ క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఇసోఫాగస్ క్యాన్సర్, హార్ట్ స్ట్రోక్, స్త్రీలకు ప్రెగ్నెన్సీ సమస్యలు, అంటే ప్రేమేచూర్ బర్త్, లో బర్త్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ధూమపానం వల్ల చర్మ సమస్యలు, అలాగే అంటే చర్మం పొడి పారడం, ముడతలు మరియు చర్మ క్యాన్సర్ , దంత సమస్యలు కూడావచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే ముఖ్యంగా సిగరెట్ , బీడీ,చుట్టతాగే వారి కంటే పక్కనుండి ఆ వదిలివేసిన పొగనుప్పీల్చడం వల్ల కూడా అనేక సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా చెప్పాలంటే త్రాగే వారి కంటే వదిలేసిన పొగను పక్కనున్న వారు పీల్చడమే వారికే ఎక్కువ ప్రమాదకరంగా ఉంటుంది .కావున త్రాగే వారి పక్క ఉండకుండా అలాగే ప్రజలు కూడా బహిరంగ ప్రదేశంలో త్రాగకుండా ఉండడం అసలు త్రాగకుండా ఉండడం చాలా శ్రేయస్కరం. ప్రభుత్వం వారు ఒకటి గుర్తించాలి అసలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పూర్తిగాక్లోజ్ చేస్తే ఈ ఆవశ్యకత అనేది ఉండదు.ప్రభుత్వం వారు ఎంతో వెచ్చించి పొగ తాగడం హానికరమని అంటున్నారు అంటూ మళ్ళీ మ్యాను ఫ్యాక్చరింగ్ వాడికి యూనిట్లకు లైసెన్స్ ఇస్తున్నారు కాబట్టి ప్రభుత్వం అనేది పునరాలోచించి సమూలంగా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ లైసెన్స్ క్లోజు చేస్తే ఈ సమస్య ప్రజల్లో ఇప్పటికి రాదు వారిని ప్రజలను మీరు ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం చేసిన వాళ్ళు అవుతున్నారని విజ్ఞప్తి చేస్తున్నాము.



ధూమమపానం మానేయడం వల్ల ప్రయోజనాలు శ్వాసకోశ వ్యవస్థ మెరుగుదల, హృదయ ఆరోగ్యం మెరుగుదలగా, చర్మం మరియు జుట్టు ఆరోగ్యంగా మెరుగు పడుతుంది. కొన్ని సూచనలకు గాను ధూమపానం మానేయాలని మీకు మీరుఅని నిశ్చయించుకోండి. ధూమపానానికి బదులుగా మీకు మీరే ప్రత్నాయములు ఏర్పరచుకోండి. . మెడిటేషన్, కౌన్సిలింగ్, గ్రూపు లాంటి లో పాల్గొనండి.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్ ,మోహన్ ,రామ శ్రీనివాస్ ,సురేందర్, మహేందర్ మరియు తాటి పెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపన్యాస పోటీలు



గద్వాల మార్చి 11 (వుదయం ప్రతినిధి): స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల నందు ఆచార్య షేక్ కలందర్ భాష అధ్యక్షతన, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ వారి ఆధ్వర్యంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే భాస్కర్ ఆధ్వర్యంలో " వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ –2026" లో భాగంగా "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ లెసన్స్ టు ఇండియన్ డెమోక్రసీ" అనే అంశంపై జోగులాంబ గద్వాల జిల్లా స్థాయిలో 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల లోపు వయసు కలిగిన యువతీ యువకులకు కళాశాల సెమినార్ హాల్ నందు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ ఆఫ్ ఇండియా డిస్టిక్ ఆఫీసర్ కోట నాయక్, ఆత్మీయ అతిథులుగా డాక్టర్ ఎస్ జె సంపత్ కుమార్, పి కృష్ణమూర్తి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లో భాగంగా 2047 కు భారతదేశ అగ్రస్థానంలో చేరుకోవాలంటే యువతి యువకులదే ప్రధాన పాత్ర వహిస్తారని వారు అన్ని రంగాలలో నైపుణ్యం సాధించాలని తెలియజేశారు. ముఖ్య అతిథి కోటా నాయక్ మాట్లాడుతూ 2047 సంవత్సరానికి భారతదేశం స్వాతంత్రం పొంది నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రభుత్వము వికసిత్ భారత్ యూత్ పార్లమెంటు చేపడుతుందని, దీనిని యువతి యువకులు సద్వినిగం చేసుకొని ఈ కార్యక్రమంలో పాల్గొని భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని తెలియజేశారు. ఈ ఉపన్యాస పోటీల్లో వివిధ కళాశాల జిల్లా నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు వరసగా జి.రామకళ, అశోక్, తేజస్వి, గాయత్రి, డి ప్రసన్న. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఉపన్యాస పోటీలకు పంపించడం జరుగుతుంది. పాల్గొన్న విద్యార్థులకు, గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెమొంటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చంద్రమోహన్, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ కోఆర్డినేటర్ వి సురేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ ఏ రాధిక, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జిటి పద్మ, కే భాస్కర్, బి పవన్ కుమార్, డాక్టర్ కే సత్యన్న, డాక్టర్ సత్తెమ్మ, ఎంహెచ్ నాగభూషణం, కళాశాల సూపరింటెండెంట్ జి రమేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ పరివర్తన సైనికుడు హరి అశోక్ కుమార్...!

**– పొగాకు వినియోగ వ్యసనం నివారణకు ప్రచారం అవగాహన సదస్సులు...**



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) పొగాకు వ్యసనం సామాజికంగా వ్యక్తి గతంగా అనేక దుష్పరిమాణాలకు దారి తీస్తుంది జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులుగా పిల్లల నిరాధరణకు గురైన వయోధికులకు సేవలందిస్తున్న రిటైర్డ్ తహసీల్దార్ న్యాయవాది హరి అశోక్ కుమార్ పొగాకు నియంత్రణకు విశేష కృషి చేస్తున్నారు. పొగాకు వ్యసనం వ్యక్తుల ఆరోగ్యాన్ని కుదేలు చేస్తున్న నేపథ్యంలో హరి అశోక్ కుమార్ 2013 లో తహసీల్దార్ గా రిటైర్డు కాగా అప్పటి నుంచి న్యాయవాది గా సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు గా సేవలందిస్తూ పొగాకు వ్యసనం దుష్పరిమాణనాల పై ప్రచారాలు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ స్ఫూర్తి గా నిలుస్తున్నారు పొగాకు నియంత్రణ పై విశేషంగా పని చేసే వ్యక్తులకు రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో కంట్రోల్ సంస్థ ఏటా టుబాకో కంట్రోల్ హీరో పురస్కారం అందిస్తుంది.

ఈ పురస్కారాన్ని ఆయన ఇటీవల అందుకున్నారు దేశ వ్యాప్తంగా ఎంపికైన 16 మందిలో జిల్లా నుంచి ఎంపికైన తొలి వైద్యేతర వ్యక్తి కావడం విశేషం సిగరెట్ తంబాకు గుట్కా ఇతరత్రా మత్తు పదార్థాలను తీసుకునే యువత విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని వీటిని తీసుకోవడం వలన జరిగే నష్టాలను పోస్టర్ల ద్వారా సామాజిక మాధ్యమాల్లో వీడియోల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. సరదాగా మొదలై అలవాటుగా మారుతున్న పొగాకు పదార్థాల వ్యసనాన్ని వీడాలని చెబితే మొదట్లో కొందరు వాగ్వాదాలు చేశారాని దాడులకు కూడా ప్రయత్నించారని మా ప్రతినిధితో అన్నారు అయినప్పటికీ తరుచుగా పొగా అనర్థాలపై ప్రచారం చేస్తున్నానని సీనియర్ సిటిజన్స్ కౌన్సిలింగ్ కేంద్రం బిబి లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నానని తమ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం పిసి హన్మంత్ రెడ్డి లు సహకరిస్తున్నారని చెబుతున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




అలంపూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగి దొడ్డి గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం, వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ప్రత్యేకమైన కార్యక్రమం. ఈ రోజున విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, తరగతి నాయకులుగా బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణలో పాల్గొంటారు. దీనివల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, క్రమశిక్షణ పెరుగుతాయి. ఈ కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతులకు పాఠాలు బోధిస్తారు. మరికొందరు హాజరు నమోదు చేయడం, అసెంబ్లీ నిర్వహించడం, పాఠశాల క్రమశిక్షణను పర్యవేక్షించడం వంటి పనులు చేస్తారు. ఈ అనుభవం ద్వారా ఉపాధ్యాయుల కష్టాలు, బాధ్యతలను వారు అర్థం చేసుకుంటారు. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. సమస్యలను ఎలా పరిష్కరించాలో, సమయాన్ని ఎలా నిర్వహించాలో నేర్చుకునే అవకాశం కల్పిస్తుంది. పరస్పర సహకారం, నాయకత్వం, సంభాషణ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. మొత్తానికి పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఆట పాటలతో, డాన్సులతో ఎంతగానో అలరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర దాస్, బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, గ్రామ సర్పంచు వెంకటేష్, వార్డు మెంబర్ కురువ పరుశు రాముడు, బలరాం, నరసింహులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని, విద్యార్థినిలు పాల్గొనడం జరిగినది.

# పుష్కర ఘాట్ల మరమ్మతులు చేపట్టాలి...

**– నూతన పుష్కర ఘాట్ల మంజూరు...**

**– మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సంజయ్**



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) గోదావరి పుష్కరాల సందర్భంగా జగిత్యాల నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం నూతన పుష్కర ఘాట్ల మంజూరు పుష్కర ఘాట్ల మరమ్మత్తులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి కమ్మునూరు గ్రామాలలోని పుష్కరఘాట్ల మరమ్మతులు అలాగే రంగసాగర్ మంగేల చిద్రవేణిగుడెం రేకులపల్లి చిన్న కొల్వాయి లో నూతన పుష్కర ఘాట్ల ను మంజూరు ఇప్పించగలరని మంత్రి ని కోరారు.

# జిల్లా ఆత్మ చైర్మెన్ గా కాటిపెల్లి గంగారెడ్డి నియామకం...



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి): రాయికల్ మండల ఇటిక్యాల గ్రామ నాయకులు మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్ గా నియామకం అవ్వగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు నాయకులు రవీందర్ రావు కోల శ్రీనివాస్ శేఖర్ రెడ్డి బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి సొల్లు సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శంభాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు



అలంపూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి): వడ్డేపల్లి మండలం జూలేకల్ గ్రామంలో బుధవారం నాడు శంభాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూలేకల్ గ్రామ యువత మాట్లాడుతూ శంభాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఆయన త్యాగం ధైర్యాన్ని స్మరించుకునే రోజు. శంభాజీ మహారాజ్ గొప్ప యోధుడు, ధైర్యవంతమైన రాజు. ఆయన శివాజీ మహారాజ్ కుమారుడు. మరాఠా సామ్రాజ్య రెండవ చక్రవర్తి. శంభాజీ మహారాజ్ 1657లో జన్మించారు. తన తండ్రి మార్గంలో నడుస్తూ దేశం, ధర్మాన్ని కాపాడటానికి ధైర్యంగా పోరాడారు. ఆయన శౌర్యం, తెలివితేటలు, పరాక్రమం వల్ల ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఔరంగజేబు సైన్యంతో జరిగిన పోరాటాల్లో శంభాజీ మహారాజ్ ఎంతో ధైర్యంగా ఎదుర్కొన్నారు. చివరకు శత్రువుల చేతిలో పట్టుబడి తీవ్ర హింసను ఎదుర్కొన్నప్పటికీ తన ధర్మాన్ని, స్వాభిమానాన్ని విడిచిపెట్టలేదు. 1689లో ఆయన వీరమరణం పొందారు. శంభాజీ మహారాజ్ వర్ధంతి రోజున ప్రజలు ఆయన ధైర్యం, త్యాగం, దేశభక్తిని స్మరించుకుంటారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ధైర్యంగా, న్యాయంగా జీవించాలని సంకల్పిస్తారు. ఆయన త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.

# దేవాలయ భూమిని కాపాడండి...

**– మంత్రి అడ్లూరి కి విన్నవించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ఎండోమెంట్ భూమిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ లకు వినతి పత్రం అందజేశారు కోరుట్ల పట్టణంలోని సర్వే నంబర్ 1497లో సుమారు 3.17 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమి ఎండోమెంట్ శాఖ పరిధిలో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు ఈ భూమి దేవాలయ అభివృద్ధి ఆలయానికి సంబంధించిన అవసరాల కోసం ఉపయోగపడాల్సి ఉండగా కొంత మంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆయన పేర్కొన్నారు దేవాలయానికి చెందిన విలువైన భూములపై ఇలాంటి ఆక్రమణలు జరగడం ఆలయ పరిపాలనకు నష్టం కలిగించడమే కాకుండా భక్తుల మనోభావాలను కూడా దెబ్బతీస్తుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ ఎండోమెంట్ అధికారులతో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి ఆ భూమి సరిహద్దులను స్పష్టంగా గుర్తించి (డిమార్కేషన్ చేసి) జరిగిన ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కోరారు అలాగే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరగకుండా తగిన రక్షణ చర్యలు కూడా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి దేవాలయ ఆస్తిని పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.

# కళ్యాణ లక్ష్మి షాపింగ్ మాల్ చెక్కుల అందజేత...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**




మెట్ పల్లి మార్చి 11 (వుదయం విలేఖరి) మెట్‌పల్లి పట్టణంలో గల ఎంపీడీఓ కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణం మండలానికి చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మొత్తం 65 లక్షల 7 వేల 540 రూపాయల విలువగల 65 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాల ద్వారా ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గి పేద కుటుంబాలకు పెద్ద సహాయంగా నిలుస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



అలంపూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి): పదవ తరగతి 2025–2026 విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం అయిజ మండలం భూంపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీహెచ్ఎం పి.వకుళమాలిక అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు సిద్ధంగా ఉండాలని కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. పరీక్ష కేంద్రంలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా సంసిద్ధతతో, మంచి ప్రణాళికతో ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాలను వీడి ఉన్నత చదువుల కోసం వెళ్లే సమయంలో వారికి వీడ్కోలు పలకడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం అని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 10 వ తరగతి, ఇంటర్మీడియట్ కష్టపడి చదివితే జీవితంలో సుఖపడుతారని తెలిపారు. కావున ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని కొరకు నిర్విరామంగా కృషి, పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని అంత వరకు విశ్రమించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం యం.భీమేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, ఉమాదేవి, రాజగోపాల్ రెడ్డి, నరేష్ గౌడ్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జనగణన-2027 తొలి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ శిక్షణ ప్రారంభం...



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) జనగణన––2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలి దశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సెస్ (హెచ్ఎల్ఓ) కు సంబంధించి జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం జగిత్యాల జిల్లా ఐడీఓసీ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ప్రారంభమైంది ఈ శిక్షణ కార్యక్రమం మార్చి 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడుతుంది జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూప కల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు ప్రజల నివాస గృహాల వివరాలు మౌలిక సదుపాయాల స్థితి కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ జనగణన ప్రక్రియ పారదర్శకంగా ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం డిజిటల్ పరికరాల వినియోగం ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు కేటాయించిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు చార్జ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్ లో గల సత్య హరిచంద్ర స్మశాన వాటిక లో రోటరీ ఆపి రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 3 దశాబ్దాలుగా ఆపి రూటరీ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని హైదరాబాద్ మహా ప్రస్థానం తరహాలో అత్యున్నత సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని పుట్టిన వారు గిట్టక తప్పదు చనిపోయిన తర్వాత వారి ఆత్మ ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలని ఆపి రోటరీ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్ లు అరవ లక్ష్మి పద్మ సింగరావు రాగుల ప్రదీప్ పిట్ట ధర్మరాజు బొలుసాని శ్రీనివాస్ రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి రెడ్ క్రాస్ సభ్యులు మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్ టివి సూర్యం బోడ్ల జగదీష్ వేణుగోపాల్ నాయకులు సుధాకర్ రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకాన్ని ఆవిష్కరించిన మేయర్ కోలగని శ్రీనివాస్.

కరీంనగర్, మార్చి 11(వుదయం ప్రతినిధి): సంచార జాతులు, సమగ్ర సర్వే, సంచార, అర్ధసంచార, విముక్త జాతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల అధ్యయనంపై రూపొందించిన పుస్తకాన్ని బుధవారం కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారి సంచార జాతులపై తెలంగాణలో సామాజిక సమరసతా వేదిక సమగ్ర సర్వే నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా సామాజిక సమరత బాధ్యులు మాట్లాడుతూ అక్టోబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు తెలంగాణలోని 29 జిల్లాల్లో 33 తెగల వారిని సమరత కార్యకర్తలు కలిశారని, 1450 కుటుంబాల వద్దకు 70 మందికి పైగా సమరసతా కార్యకర్తలు వెళ్లి 7000 మందికి పైగా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారని తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు 25 కి పైగా విషయాలను ప్రశ్నావళిగా రూపొందించడం జరిగిందన్నారు. వాటి ఆధారంగా సేకరించిన సమాధానాలతో పారదర్శకమైన గణంకాలతో మ్యాప్ లు,గ్రాఫ్స్ తో , 136 పేజీలతో కలర్ బొమ్మలతో కూడిన ఒక పుస్తకం ప్రచురించటం జరిగిందని వివరించారు.

దీని వల్ల అటు ప్రభుత్వానికి,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం,విశ్వ విద్యాలయాల కులపతులు,ఆచార్యులకు, సివిల్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు,ఇటు సేవా కార్యక్రమాలు చేసే స్వచ్ఛంద సేవా సంస్థలకు,సామాజిక కార్యకర్తలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధానంగా స్వాతంత్ర్యం పొంది ఇన్నేళ్లైనా సంచార జాతులు రాజ్యాంగ ఫలాలు అందక,బిక్కు బిక్కుమని బ్రతుకులు ఈడుస్తున్న దీన,దుఖితులు ఇంకా ఈ సమాజంలో వున్నారనే సత్యం అందరికీ బోధ పడుతుందన్నారు.

పక్కా ఇళ్ళు,చదువు,వైద్యం, టాయిలెట్స్,విద్యుత్,ఉద్యోగాలు,మంచి నీళ్లు, ప్రభుత్వ పథకాలు,కుల సర్టిఫికెట్స్,ఆధార్ కార్డులు మొదలైనవి అందక జీవిస్తున్న ఈ వర్గాల వారి కోసం సమరసతా వేదిక అండగా నిలుస్తుందన్నారు. అటు పాలకులు ఇటు సభ్య సమాజం ఈ వర్గాల వారిని తోటి భారతీయులుగా భావించి,వారి అభ్యున్నతికి ఉపయోగపడే సూచనలు,సలహాలు అందించే విధంగా ఈ పుస్తకం తెలుగులో,ఇంగ్లీష్ భాషలలో ప్రచురించడం జరిగిందని తెలిపారు.



ఇట్టి కార్యక్రమంలో సామజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు, బోయిని పురుషోత్తం, కనికరం లక్ష్మణ్, ఉండేటి శ్రీకాంత్, దావు సంతోష్ కుమార్ సమరసత సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 14 నుండి ప్రారంభం...



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 నుండి ప్రారంభం కాబోయే ఎస్ ఎస్ సి పరీక్షల నిర్వహణకు కేటాయింపబడిన చిప్ సుపరెండెంట్ లకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు నియమ నిబంధనల అవగాహనకు మరొకసారి ఐడిఓసి జగిత్యాల కలెక్టరేట్ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజా గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి హాజరైన (20) మండల విద్యాధికారులకు (68) సూపర్ ఇండెంట్లకు (68) డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు జిల్లా అడిషనల్ కలెక్టర్లు సూచనలిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించాలని జిల్లాలో విద్యార్థులంతా పరీక్షలు చక్కగా రాసేలా తగిన నియమాలు పాటిస్తూ విధి నిర్వహణలో ఎలాంటి వివక్షలకు పొరపాట్లకు తావు లేకుండా ఇప్పటికే సూచించబడిన నిబంధన ప్రకారం నడుచుకోవాలని ఏదైనా అనుమానం ఉంటే ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని అన్ని పరీక్ష కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి జిల్లాలోని ఎస్ ఎస్ సి విద్యార్థులంతా పరీక్షలకు హాజరగునట్లు చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్ పాల్గొన్నారు

## మండలంలోని పలు పాఠశాలల సందర్శించిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట మార్చి 11 (వుదయం ప్రతినిధి ): త్వరలో జరగనున్న పదవ తరగతి చివరి పరీక్షల నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు ఈ సందర్భంగా పార్కలగండి గిరిజన బాలుర ఆశ్రమపాఠశాల పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమపాఠశాల మల్కారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా చదువుకోవాలని సూచించారు ప్రతిరోజూ చదివిన పాఠాలను పునర్విమర్శ చేసుకుంటూ సమయపాలనతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు లక్ష్యంతో చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులతో మాట్లాడిన నేపథ్యంలో పదవతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా ప్రణాళిక ద్వారా వారిని చైతన్యవంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే మెరుగైన విద్యా బోధన

**– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల మార్చి 11 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిష్ణాతులైన అధ్యాపకులు మెరుగైన విద్యా బోధన చేస్తారని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని ప్రభుత్వ ఎంఏఎల్ డీ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన కరపత్రాలను బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో కళాశాల అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో ఆంగ్ల, తెలుగు మాధ్యమంలో అనేక కోర్సులు ఉన్నాయని, ఇక్కడ విద్యను అభ్యసించిన వేలాదిమంది మంచి స్థాయిలో స్థిరపడడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దోస్త్ వెబ్ ఆప్షన్ లలో ఈ కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఎన్నుకోవాల్సిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు షేక్ కలందర్ భాష, అధ్యాపకులు చంద్రమోహన్, సంపత్ కుమార్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల రెసిడెన్షియల్ స్కూల్ లో వైద్య శిబిరం



గద్వాల మార్చి 11 (వుదయం ప్రతినిధి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగ 99 రోజుల ఆరోగ్య కారక్రమంలో భాగంగా బుధవారం టిజిఎమ్ఆర్ఈఎన్ రెసిడెన్షియల్ పాఠశాలలో టివివిపి స్పెషలిస్ట్ డాక్టర్లు, ఆర్ బి ఎస్ కె బృందం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా హాస్పిటల్, అలంపూర్ నుండి డా. రమేష్ చంద్ర మెడికల్ క్యాంపు సందర్శించి ప్రోగ్రామ్ యెక్క వివరాలు తెలుసుకోవడం జరిగినది. ఈ మెడికల్ క్యాంపులో 385 విద్యార్థినులను పరీక్షించి అవసరమైన వారికి హీమోగ్లోబిన్ పరీక్షలు చేసి అధిక రక్త హీనత ఉన్నవారిని ప్రభుత్వ ఆసుపత్రికి కు రెఫెర్ చేయడం జరిగినది. మిగతా అందరికి ఐరన్ ట్యాబ్లెట్లు ఇవ్వడం జరిగింది. అలాగే చర్మ సంబంధిత, ఇతర ఆరోగ్య సమస్యలు వున్నా వారికి క ట్రీట్మెంట్ చేయడం జరిగినది. కౌమార దశలో జరిగే హార్మోన్ ల సమస్యలు, పర్సనల్ హైజీన్, యోగ, ఎక్సర్సైజ్, సమతుల ఆహారం, రక్తహీనత నివారణ, హీట్ స్ట్రోక్ జాగ్రత్తలు, పరీక్షల సమయంలో మానసిక స్థైర్యం గురించి స్పెషలిస్ట్ డాక్టర్లు చేత విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య కారక్రమంలో డా. శ్యామ్ చిన్న పిల్లల వైద్య నిపుణులు, డా. వృషాలిని, దంత వైద్య నిపుణులు, డా. నిహారిక స్త్రీ వైద్య నిపుణులు, డా. జయరాజు, వారి బృందం పాల్గొన్నారు.

## చెస్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచన శక్తి ఏకాగ్రత పెరుగుతుంది...

**– జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ చెస్ నెట్వర్క్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హైస్కూల్ లో చెస్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేసి విద్యార్థులకు చెస్ బోర్డు లు పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ చెస్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచన శక్తి ఏకాగ్రత పెరుగుతుందని నేటి యుగంలో విద్యార్థులు సోషల్ మీడియా మొబైల్ కు బానిస అవుతున్నారని చెస్ క్రీడలు ఆడడం వల్ల చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారని నేటి ప్రపంచంలో మీడియా ను సోషల్ మీడియా డామినేషన్ చేసే స్థితికి వచ్చిందన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు చదువు తో పాటు క్రీడలు ముఖ్యం అని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించాలన్నారు విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణీ మంచి కార్యక్రమం అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ కౌన్సిలర్ అరవ లక్ష్మీ ప్రిన్సిపాల్ చంద్ర కళ పి ఆర్ టి యు అధ్యక్షులు ఆనంద్ రావు అమర్నాథ్ రెడ్డి చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ అధ్యక్షులు గండ్ర వెంకటరమణ రావు కో ఆర్డినేటర్ సురేష్ వేణు గోపాల్ రావు కొలగాని సత్యం మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ రిటైర్డ్ ఏంఈఓ నారాయణ రహీమ్, ఉపాధ్యాయులు విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేసిన

**– 4వ వార్డ్ కౌన్సిలర్ జ్యోతి**



అలంపూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని 4వ వార్డు కౌన్సిలర్ జ్యోతి బుధవారం మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, కమిషనర్ సైదులుకి వినతిపత్రం అందజేశారు. అయిజ-గద్వాల్ రోడ్డు సర్వే నంబర్ 65 గల సీలింగ్ భూమిని ఫైర్ స్టేషన్‌కు కేటాయించాలని కౌన్సిలర్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పేదలకు 7 ఎకరాల సీలింగ్ భూమి కేటాయించినా, కొందరు మాత్రమే కబ్జా చేసుకున్నారు. మిగిలిన భూమిని రియల్ ఎస్టేట్ దళారులు ఆక్రమించి అమ్ముతూ లాభాలు పొందుతున్నారు. ఈ భూమిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తే మున్సిపాలిటీ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో అగ్నిప్రమాదాల నుంచి ఆస్తి నష్టాలను నివారించవచ్చని కౌన్సిలర్ జ్యోతి స్పష్టం చేశారు.

## జీతాలు లేక అలమటిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది



వేంసూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి): గత మూడు నెలలుగా జీతాలు లేక అలమటిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది ఏపీవో, ఈ సి, టి ఏ,ఎఫ్ ఏ లకు జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పిల్లలకి స్కూల్ పేజీలు కట్టలేక, నెలవారి ఈఎంఐలు కట్టలేక, కిరాణా షాపులో అప్పులు పుట్టక, వంట సరుకులు కూడా ఇవ్వక పోవటంతో కుటుంబం మొత్తం పస్తులతో ఉండాల్సి వస్తుంది. రోజులో ఒక పూట తింటే మరొక పూట పస్తులే, అనారోగ్యం పాలైతే కనీసం వైద్య చేయించుకోవడానికి డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని వాళ్ల గోడు వెళ్ళబుచ్చారు. ఇంటి అద్దెలు చెల్లించకపోవడం వలన ఇంటి యజమానులు ఇల్లు ఖాళీ చేయమంటున్నారని, కనీసం పండగల పూట కూడా పస్తులే ఉండవలసి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మూడు నెలల జీతాలు ఒకేసారి ఇచ్చినట్లయితే తమ బాధలు తగ్గుతాయని మీడియా ముందు ఆశాభావం వ్యక్తం చేసినారు.

## అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు అన్నప్రసన...

**- స్థానిక కౌన్సిలర్ కళాల రాధ సాయిచంద్**



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మార్కండేయ వీధి 1 అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం అన్న ప్రసన్న కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ మన్నెమ్మ స్థానిక కౌన్సిలర్ కళాల రాధ సాయిచంద్ ల అధ్యక్షతన కార్యక్రమం చేపట్టడం జరిగింది గర్భిణీలు తీసుకునే పోషకాహారం గురించి సిడిపిఓ మన్నెమ్మ సూపర్వైజర్ అనిత మెడికల్ ఆఫీసర్ లు వివరించారు ప్రతినెల 0–5 సంవత్సరాల పిల్లలు బరువులు తీయాలి మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ లు తెలిపారు అనంతరం నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కళాల రాధ సాయిచంద్ లను సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ సిడిపిఓ మనెమ్మ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దహనం కేసులో కోర్టుకు హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



గద్వాల మార్చి 11 (వుదయం ప్రతినిధి): గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టుకు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు. గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పై పెట్టిన అక్రమ కేసులకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కేసులో కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులను వేధిస్తుందని మండిపడ్డారు. వీరి వెంట, మోనేష్, ఎస్.రాము నాయుడు, వెంకటేష్ నాయుడు, రాజు నాయుడు, తిమ్మప్ప గౌడ్, కంగారు తిమ్మప్ప, రాజు, తిమ్మారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేపట్టనున్న అంజన్న ఆశీర్వాద యాత్ర...



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టనున్న అంజన్న ఆశీర్వాద యాత్ర కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి తేదీ 14 3 26 శనివారం రోజున ఉంది కావున తేదీ 11 3 2026 బుధవారం మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఎర్రం మహేష్ వహించగా కార్యక్రమానికి కథలాపూర్ మండలం నుండి 300 మంది కార్యకర్తలు వెళ్లాలని నిర్ణయించారు ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రి సత్యం పిడుగు ఆనంద్ రెడ్డి నరెడ్ల రవి కథలాపూర్ మహేష్ వోడ్డేటి సునీల్ కాసోజీ ప్రతాప్ బొమ్మ మధు కంటే రాజం ప్రవీణ్ ప్రసాద్ కమలాకర్ జలెందర్ రెడ్డి నరేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు